క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుండాకాంప్లెక్స్: సరూర్‌నగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని 11కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో బుధవారం అంతరాయం ఉంటుందని డివిజనల్ ఇంజనీర్ కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరానగర్ 11కేవీ ఫీడర్ పరిసర ప్రాంతాలు ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకు, ఆదర్శనగర్ ఫీడర్ పరిధి నాగోల్ మూసీ, అల్కాపురి, అరుణోదయ నగర్ రోడ్డు నెంబర్ 1 నుంచి 8 వరకు ఉదయం 9గంటల నుండి 10 గంటల వరకు, సిరీస్ ఫీడర్ లో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు, శివపురి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు.

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

కందుకూరు: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కందుకూరు చౌరస్తాలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 7గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి యువత, ప్రజలు ఎత్తున హాజరవ్వాలని ఆయన కోరారు.

రేపటి నుంచి రాజశ్యామల మహాయాగం

తుక్కుగూడ: విశ్వ కల్యాణం, లోక సంక్షేమం కోసం మాజీ హోంశాఖ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు చతురాయతన శత చండీ సహిత శ్రీ రాజశ్యామల మహాయాగం నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 22 నుంచి 26వరకు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్‌లోని తమ నివాసంలో యాగం నిర్వహిస్తామని చెప్పారు. దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారద పీఠాదీశ్వరుల దివ్యాశీసుస్సులతో ఆరు రోజుల పాటు యాగం నిర్వహిస్తామని చెప్పారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని సూర్యగిరి ఎల్లమ్మతల్లికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం అమ్మవారికి ప్రీతిపైన రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పాలక మండలి సభ్యులు, పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భరోసా ఇచ్చిన బాల్యమిత్రులు

గాయపడిన మిత్రుడికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కందుకూరు: ఇటీవల ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి పూర్వ విద్యార్థులు ఆర్థికసాయం అందజేసి ఆదర్శంగా నిలిచారు. మండల పరిధిలోని దెబ్బడగూడకు చెందిన డి.ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద రెస్ట్‌లో ఉంటున్నాడు. ఆయనతో పాటు కందకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో 1993–94లో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు విషయం తెలుసుకుని మంగళవారం ఆర్థికసాయం అందజేశారు.

ఆన్‌లైన్ క్విజ్ పోటీలు విజయవంతం చేయండి

కాంగ్రెస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు గణేశ్‌నేత

దిల్‌సుఖ్‌నగర్: పీసీసీ ఆధ్వర్యంలో జూలై 2న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వమించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు దేవభాస్కర్‌రెడ్డి సూచనల మేరకు ఆర్‌కేపురంలో పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు రవికుమార్ నేత, రమేశ్ నేత, శ్రీశైలం, విజయ్, రామకృష్ణ గౌడ్, సైదులు, శ్రీను, కృష్ణ, శ్రావణ్ కురుమ, శివ, నాభి, మహేశ్, బాలు, విప్లవ్ రెడ్డి, జగదీశ్, సంతోశ్, నవీన్, ఉదయ్, అనుదీప్, ప్రభ, తదితరులు పాల్గొన్నారు.

ఎండలో ఎదురుచూపులు

- బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఆర్టీసీనే నమ్ముకున్న వారికి కష్టాలు తప్పడం లేదు. చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నా నిలువ నీడ లేక అవస్థలు పడుతున్నారు.



బడంగ్‌పేట చౌరస్తాలో బస్సుల కోసం ప్రయాణికుల పడిగాపులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లో బస్ షెల్టర్లు లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న షెల్టర్లు తొలగించడంతో ఎండకు ఎండి వానకు తడవాల్సి వస్తోంది. మరో వైపు ఉన్న షెల్టర్ల స్థానంలోనూ బస్సులు నిలపకోవడంతో నిలువ నీడ లేని చోట వేచియుండి ఎక్కాల్సిన దుస్థితి. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, అటు ఆర్టీసీ అధికారులు మాత్రం ఈ విషయంలో చోద్యం చూస్తున్నారు. కార్పొరేషన్ కేంద్రంలో రోడ్ల వెడల్పులో భాగంగా రోడ్లకు ఇరువైపులా బస్ షెల్టర్లను తొలగించారు. సీతామెడోస్, జిల్లా పరిషత్ హైస్కూల్, పాత గ్రామ పంచాయితీ ఆఫీస్, పెద్ద గణేశ్ ఎదుట, అన్నపూర్ణ నగర్ కాలనీ, బడంగ్‌పేట కమాన్ వద్ద ఉన్న బస్ స్టాప్ షెల్టర్లను తొలగించారు. కానీ నేటికీ వాటిని తిరిగి వాటిని నిర్మించలేదు.

షెల్టర్లు ఒక చోట.. బస్సులు నిలిచేది మరోచోట

బడంగ్‌పేట పాత గ్రామ పంచాయితీ వద్ద (ప్రస్తుతం ధర్నా చౌక్ చౌరస్తా) బస్ షెల్టర్ లేదు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద బస్ షెల్టర్ నిర్మించారు. ఆషెల్టర్లను కారు పార్కింగ్‌లకు ఉపయోగిస్తున్నారు. దీంతో ప్రయాణికులు అక్కడ నిలబడటం ఇష్టపడక ఎండైనా సరే చౌరస్తాలోనే బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. నిర్మించిన షెల్టర్లను మాత్రం మున్సిపల్ అధికారులు అడ్వర్‌టైజ్‌మెంట్లకు వాడుకుంటున్నారు. బస్‌లకోసం ఎదురుచూసి విసిగెత్తి ప్రయాణికులు ఆటోలను ఆశ్రయిస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి



ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన బస్ షెల్టర్లు రోడ్ల వెడల్పు పేరుతో కూల్చివేశారు. బస్సుల కోసం వేచి ఉండేందుకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సరైన చోట షెల్టర్లు నిర్మించి బస్సులు అక్కడే నిలిపేలా చర్యలు తీసుకోవాలి.

– భుజంగారెడ్డి, బడంగ్‌పేట్

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు
- పుస్తకాలు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

బడంగ్‌పేట్: ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం బడంగ్‌పేట జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్పొరేటర్లు గొర రమాదేవి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పి.దర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరిట దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అంకితభావంతో కూడిన బోధన జరుగుతుందన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారని వివరించారు. ప్రైవేట్ పాఠశాలల దోపిడీ మాయలో తల్లితండ్రులు మోసపోవద్దని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాల్లో ఉచిత సౌకర్యాలతో పాటు, యూనిఫామ్స్, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, పరిశుభ్రమైన తాగునీరు లభిస్తుందని వివరించారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ కవిత, హెచ్‌ఎం కె.అర్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం

2022–23 విద్యాసంవత్సరంలో బడంగ్‌పేట జెడ్పీహెచ్‌ఎస్‌లో పదోతరగతిలో ఉత్తీర్ణత సాధించి మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను మంగళవారం కార్పొరేటర్లు రమాదేవి, శ్రీనివాస్‌రెడ్డి, దర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కె.శ్రావణి(9.2), జె.జ్యోత్స్న(9.0), కె.భానుపూజ(8.5), కె.సృజన(8.3), ఈ.కవిత(8.2), ఎస్.అక్షిత(8.0) ఉన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్లు

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



వైద్య సిబ్బందికి కేసీఆర్ కిట్లు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

జెడ్పీటీసీ సభ్యుడు జంగారెడ్డి

కందుకూరు: మండల పరిధిలోని రాచులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఎంపీపీ మంద జ్యోతిపాండు, జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి వైద్య సిబ్బందికి కేసీఆర్ కిట్లు, ఆశ వర్కర్లకు నూతన డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌చారి, బీఆర్‌ఎస్ నాయకులు సామయ్య, దీక్షిత్‌రెడ్డి, ప్రశాంత్‌చారి, రమేశ్‌చారి, వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన సర్పంచ్

కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఉపసర్పంచ్

మహేశ్వరం: కులం పేరుతో దూషించిన పోరండ్ల సర్పంచ్‌ను పదవి నుంచి తొలగించాలని ఉప సర్పంచ్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం మండల పరిధిలోని పోరండ్ల గ్రామంలో ఈ నెల 14న హనుమాన్ ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఉప సర్పంచ్ పెంజర్ల మల్లేశ్ ఆలయంలోకి వెళ్లారు. అక్కడే ఉన్న సర్పంచ్ శకుంతలరెడ్డి ఉపసర్పంచ్‌ను ఆలయం నుంచి వెళ్లాలని కులం పేరుతో దూషించిందని పేర్కొన్నారు. అక్కడే ఉన్న సర్పంచ్ భర్త మచ్చ మహేందర్ రెడ్డి 'మాదిగోళ్లు గుడికి రావద్దని వారుంటే తాను గుడిలోకి రాను అని మాదిగోన్ని బయటకు పంపించండి' అంటూ దుర్భాషలాడాడని ఫిర్యాదులో ఆరోపించారు. ఈ మేరకు ఉప సర్పంచ్ మహేశ్వరం పీఎస్‌లో సర్పంచ్, ఆమె భర్తపై అట్రాసిటీ కేసు పెట్టారు. పోలీసులు వారికి మద్దతుగా వ్యవహరిస్తున్నాడన్నారు. కలెక్టర్ స్పందించి ఆమెను సర్పంచ్ పదవి నుంచి తొలగించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి రవికుమార్,, పోరండ్ల ఉప సర్పంచ్ మల్లేష్, దళిత నాయకులు పి.జగన్, పి.కార్తీక్, రమేశ్, ఎం.అశోక్, పి.మహేందర్ తదితరులన్నారు.



కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న ఉప సర్పంచ్ మల్లేశ్, దళిత నాయకులు

దశాబ్ది సంబురం.. విద్యా దినోత్సవం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 19వ రోజు విద్యాదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసిన పాఠశాలలను ప్రారంభించారు. విద్యారంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు.



కందుకూరు: ఎన్‌ఆర్‌ఐ కళాశాలోని గురుకులంలో జెండా ఆవిష్కరణ

అందంగా ముస్తాబు చేసిన పాఠశాలలు

హుండాక్లాంప్లెక్స్: విక్టోరియా మెమోరియల్ హోమ్ పాఠశాల్లో మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించారు. ఉపాధ్యాయులు విద్య అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్స్‌పాల్ ప్రభుదాస్, సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి, లైబ్రరీ ఇన్‌చార్జి భాస్కర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతులు వినియోగించుకోవాలి

కందుకూరు: ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి తల్లిదండ్రులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే వసతులను వినియోగించుకోవాలని ఎంపీపీ మంద జ్యోతిపాండు, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కందుకూరు జెడ్పీహెచ్‌ఎస్, ఎన్‌ఆర్‌ఐ కళాశాలలోని గురుకులంలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. వచ్చే ఏడాది మొదటి ర్యాంకు సాధించిన వారికి రూ.10వేలు అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ శమంతకమణి, ఎంపీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు కార్తీక్, పూజితప్రశాంత్‌చారి, మోహన్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ బీరమ్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ర్యాలీలు, పుస్తకాల పంపిణీ..

తుక్కుగూడ: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ వేడుకలను మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల, మంఖాల్, తుక్కుగూడ, సర్దార్‌నగర్ గ్రామాల ప్రభుత్వ పాఠశాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

మహేశ్వరం: మన ఊరు మన బడితో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుందని మన్సాన్‌పల్లి సర్పంచ్ కంది అరుణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మన్సాన్‌పల్లిలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం నిర్వహించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మన్సాన్‌పల్లి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు చంద్రకళ, బాలరాజ్, పాండు యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జానకీరామ్, గ్రామస్తులు ఆంజనేయులు గౌడ్, బాలరాజ్ గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లిలో..

పహాడీషరీఫ్: దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జల్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ యాదగిరి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు జనార్దన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు.



కందుకూరు: విద్యార్థులకు నగదు పురస్కారం అందజేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ తదితరులు



తుక్కుగూడ: సర్దార్‌నగర్‌లో పుస్తకాలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ సుమన్



హుడాకాంప్లెక్స్: పంపిణీకి సిద్ధంగా ఉంచిన పుస్తకాలను చూపుతున్న ప్రిన్స్‌పాల్ ప్రభుదాస్

సీఎం వరాలపై ప్రశంసల జల్లు



కందుకూరు: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు



బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్లు



మహేశ్వరం: అంబేడ్కర్ విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ నాయకులు

కేసీఆర్ చిత్రపటానికి పార్టీ శ్రేణుల క్షీరాభిషేకం

కందుకూరు: హరితోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ సోమవారం నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించారు. నియోజకవర్గానికి మెడికల్ కళాశాల, గ్రామాలకు ప్రత్యేక నిధులు, కందుకూరు వరకు మెట్రో రైల్ విస్తరించనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. కోరిన వెంటనే హామీలు ఇచ్చినందుకు సీఎంకు, మంత్రి సబితారెడ్డికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్, కలమ్మ, ఇందిర, మాజీ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, పార్టీ నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కార్యాలయ కార్యదర్శి బి.వెంకటేశ్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌చారి, యూత్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, రాకేశ్‌రెడ్డి, నరేశ్, రాజశేఖర్‌గుప్తా, నాగేశ్, ఇలియాస్, శ్రీకాంత్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలో..

బడంగ్‌పేట్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలోని తుమ్మలూరు అర్బన్ ఫారెస్ట్‌లో నిర్వహించిన సమావేశంలో సీఎం కేసీర్ నియోజకవర్గంతో పాటు బడంగ్‌పేట కార్పొరేషన్‌కు కలువుకుని సుమారు రూ.150కోట్ల నజరానా ప్రకటించారు. దీంతో మంగళవారం బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయ కులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.శ్రీనివాస్‌రెడ్డి, అర్జున్, స్వప్న, దీపిక, భారతమ్మ, మమత, స్వప్న, రాంరెడ్డి, లలిత, కోఆప్షన్ సభ్యుడు రఘునందన్‌చారి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: తుమ్మలూరు హరితహారం పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్ల ప్రత్యేక నిధులు ప్రకటించారు. దీంతో మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, నాయకులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ రవినాయక్, నాయకులు రాజు, శ్యామేల్ రాజు, శ్రీకాంత్, పద్మ, హరికృష్ణరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

సీఎం ప్రకటన హర్షనీయం

పహాడీషరీఫ్: మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభ్యర్థన మేరకు జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ.25 కోట్లు ప్రకటించడం హర్షనీయమని బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎక్బాల్ బిన్ ఖలీఫా అన్నారు. మున్సిపాలిటీలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ యూసుఫ్ పటేల్, షేక్ అఫ్జల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు

మహేశ్వరం: తుమ్మలూరులో నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి రూ.160.90 కోట్ల నిధులు మంజూరుతో పాటు మెడికల్ కళాశాల ఏర్పాటు, విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



తుక్కుగూడ: సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

'కంటి వెలుగు'ను వినియోగించుకోండి

మేయర్ పారిజాత



శిబిరం ప్రారంభోత్సవంలో మేయర్

పహాడీషరీఫ్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతరెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ మామిడిపల్లి వార్డు కార్యాలయంలో కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేశబురారు. ఈ శిబిరాన్ని మంగళవారం మేయర్ స్థానిక కార్పొరేటర్ శివకుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వారం రోజులపాటు నిర్వహించే ఈ శిబిరంలో ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. షుగర్ వ్యాధిగ్రస్తులు ముందుగా పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన వారు కంటి అద్దాలు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగయ్య, ఆవుల కృష్ణ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

మీర్‌పేట: పేకాట ఆడుతున్న ఏడుగురిని ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల తెలిపిన ప్రకారం.. అల్మాస్‌గూడ తిరుమలనగర్ కాలనీలోని ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు ఎల్‌బీనగర్, ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకోగా ఒకరు పరారీలో ఉన్నారు. వీరి వద్ద నుంచి రూ.52,380 నగదు, 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని మీర్‌పేట పోలీసులకు అప్పగించారు.